


keratam.in
www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
సోమవారం,19 డిసెంబర్ 2022 పేజీలు : 08

# జర్నలిస్టుల రుణం తీర్చుకుంటా..

- **కొత్త ఏడాదిలో మీ కోరిక తీరుతుంది**
- ఖమ్మంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి రోల్ మోడల్‌గా నిలుస్తా
- ఎమ్మెల్యేలతో కూర్చుని అన్ని నియోజకవర్గాల్లోను కేటాయింపునకు కృషి
- టీఆర్ఎస్‌కు టీజేఎఫ్‌తో పేగు బంధం
- టీయూడబ్ల్యుజే 3వ మహాసభలో మంత్రి అజయ్
- ఖమ్మం ప్రెస్ క్లబ్‌కు రూ.40 లక్షల నిధులు ప్రకటించిన ప్రజాప్రతినిధులు




ఖమ్మం, డిసెంబర్ 18(కెరటం ప్రతినిధి)

జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపును నూతన సంవత్సరంలో పూర్తిచేసి విలేకరుల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉద్ఘాటించారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను కేటాయించి జన్మ సార్థకం చేసుకుంటానని ప్రకటించారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్లో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన మూడో మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా నలు మూలల నుంచి తరలివచ్చిన వెయ్యి మంది జర్నలిస్టుల హర్షద్వానాల నడుమ మంత్రి అజయ్ కుమార్ జర్నలిస్టుల సమస్యలను ఉద్దేశించి ప్రసంగించారు. ఖమ్మంలో ఇప్పటికే జర్నలిస్టుల కోసం 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మాణం అవుతున్నాయని, మరో వంద ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. ఖమ్మంలో ఇళ్ల స్థలాలను కేటాయించి రోల్ మోడల్ గా నిలుస్తానని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు కూడా ఈ సమస్యను తన సమస్యగా భుజాన వేసుకుని పరిస్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఈ ప్రధాన సమస్య పరిష్కారంపై నేను ఎమ్మెల్యేలందరికీ దిక్సూచిగా నిలుస్తానని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఇళ్ల స్థలాల కేటాయింపు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలోనే జరుగుతుందని స్పష్టం చేశారు.

**టీజేఎఫ్ తో పేగు బంధం..**

టియుడబ్ల్యూజే కు టిఆర్ఎస్‌తో పేగు బంధం ఉన్నదని మంత్రి అజయ్ కుమార్ అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర సాధన




సమయంలో తెలంగాణ సారథి కేసీఆర్ కు టియుడబ్ల్యూజే బాసటగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ సమయంలో కేసీఆర్ తో కలిసి పోరాడిన అతి కొద్దిమంది ప్రముఖుల్లో అల్లం నారాయణ ఒకరని పేర్కొన్నారు.

**పోరాడి సాధించుకుందాం : అల్లం నారాయణ**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య తీవ్రమైనదని, ఇంకా అనేక సమస్యలను పోరాడి సాధించుకుందామని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఇళ్ల స్థలాల కేటాయింపు ఒకటే కాదని ఎన్నో సమస్యలను సాధించుకున్న ఘనత టియుడబ్ల్యూజే యూనియన్ కు ఉందని ఉద్ఘాటించారు. 2001లో తెలంగాణ జర్నలిస్టుల సంఘం ఏర్పడిందని తెలంగాణ ఏర్పడ్డాక కూడా తెలంగాణలో ఏకైక సంఘంగా నిలిచినది టీయుడబ్ల్యూజే మాత్రమే అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మన యూని యన్ ఒక చుక్కానిగా నిలిచి, సబ్బండ వర్ణాలను ముందుకు నడిపించిందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక టీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను జర్నలిస్టుల ఎదుటికీ తీసుకొచ్చినట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో తెలంగాణలో 4,000 మందికి రూ.7 కోట్ల నిధిని పంపిణీచేసి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నది మీడియా అకాడమీ అని గుర్తు చేశారు. దేశంలో మౌలిక తత్వాలను దెబ్బతీసే ఘోరమైన పరిస్థితులు నెలకొన్నాయని, ఒక విధంగా చెప్పాలంటే మనం ప్రకటిత ఎమర్జెన్సీని ఎదుర్కొం టున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులు మెలకువతో వ్యవహరించి అసాంఘిక శక్తుల కుట్రలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు.

**ఇళ్ల స్థలాల కేటాయింపు పెద్ద సమస్య ఏమి కాదు.. : ఎంపీ వద్దిరాజు**



జిల్లాలో ప్రధాన సమస్యగా జర్నలిస్టులు పరిగణిస్తున్న ఇళ్ల స్థలాల కేటాయింపు పెద్ద సమస్య ఏమి కాదని ఎంపీ వద్దిరాజు రవి చంద్ర పేర్కొన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరితో ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తే ఈ సమస్యకు పరిష్కార మార్గం లభిస్తుందని మంత్రి అజయ్ కుమార్ కు ఆయన సూచించారు. కొత్త సంవత్సరంలో ఇళ్ల స్థలాల కేటాయింపును జర్నలిస్టులకు కానుకగా అందివాలని విజ్ఞప్తి చేశారు.

**నాలుగు స్తంభాల్లో జర్నలిస్టులే మూలస్తంభం : ఎంపీ నామ**



ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు మూల స్తంభంలాంటి వారని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మీడియా ద్వారానే ఈ సమాజంలో అన్ని విషయాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని, అలాంటి కీలక భూమిక వహిస్తున్న మీడియా మిత్రులు నీతి నిజాయితీలే ఆయుధాలుగా ధరించి ప్రజల పక్షాన నిలవాలని సూచించారు.

**మీ శీనన్న ఎప్పుడు మీ వెంటే..: మాజీ ఎంపీ పొంగులేటి**



జర్నలిస్టులు ఎలాంటి ఆపదలో ఉన్న ఈ శీనన్న మీ వెంటే ఉంటాడని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొ న్నారు. నిజాన్ని నిర్భయంగా బయటపెట్టే సమాజ సేవకులు జర్నలిస్టులని, అలాంటి జర్నలిస్టులకు శ్రీనన్న ఎల్లప్పుడు తోడుగా నిలుస్తాడని తెలిపారు.

**ఆ సమస్యకు మీ వద్ద పరిష్కారం : జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ**



జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజా ప్రతినిధులే పరిష్కార మార్గం చూపాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నాడు ఆంధ్ర పాలకులతో కొట్లాడిన టియుడబ్ల్యూజే జర్నలిస్టులు ఇప్పుడు సంక్షేమం కోసం కొట్లాడుతున్నారని చెప్పారు. జిల్లాలో 2000 సంవత్సరం తర్వాత ఇప్పటి వరకు ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత సన్నిహితులుగా ఉన్న మంత్రి అజయ్ కుమార్ ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రలు.. ఈ సమస్యను తమ సమస్యగా భావించి సీఎంతో కొట్లాడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లాలోని దళిత జర్నలి స్టులకు దళిత బంధు వర్తింపజేసి వారి అభివృద్ధికి దోహద పడాలని కోరారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులను కేటాయిం చాలని, హెల్త్ కార్డుల సమస్యను కూడా పరిష్కరించాలని సూచించారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకత్వాలని బలహీనపరచాలని కొందరు తీవ్రస్థాయిలో కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రయ త్నాలు సూర్యుడుపై ఉమ్మి వేయడం లాంటివేనని హితవుపలికారు.

**కార్పొరేట్ చేతుల్లో మీడియా.. : ఎమ్మెల్సీ తాతా మధు**



దేశంలో అవాంఛనీయ పోకడ కొనసాగుతుందని, ప్రస్తుతం మీడియా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందని ఎమ్మెల్సీ తాత మధు పేర్కొన్నారు. జర్నలిస్టులు నీతి, నిజాయితీగా వ్యవహరిస్తూ సమాజ ఉద్ధరణకు పాటుపడుతున్నప్పటికీ కొన్ని యాజమాన్యాలు కార్పొరేట్ చేతిలోకి వెళ్లి ప్రజాస్వామ్య వ్యవస్థనే ప్రశ్నార్థకంగా మార్చాయని వాపోయారు. జర్నలిస్టు మిత్రులు అలాంటి పోకడలకు తలొగ్గకుండా ప్రజా పక్షాన నిలవాలని సూచించారు.





### (మొదటి పేజీ తరువాయి)

**నూతన ప్రెస్ క్లబ్ కు 40 లక్షల నిధులు..**

ఖమ్మంలో నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు విరివిగా తమ నిధులను కేటాయించారు. మంత్రి అజయ్ కుమార్ రూ 10 లక్షల నిధులను కేటాయించగా, ఎంపీ నామా నాగేశ్వరరావు, రూ. 10 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ. 10 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు మరో రూ. 10 లక్షలు






కేటాయించారు.

ముందుగా మహాసభలో కళాకారులు జర్నలిస్టులపై పాడిన పాటలు ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. ఈ మహాసభలో ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఖమ్మం నగర మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, టెమ్జూ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్మాయిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల కళ్యాణ్ చక్రవర్తి, రమణ కుమార్, కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, న్యూ డెమోక్రసీ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, యూనియన్ జిల్లా నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్ రెడ్డి, వి. రామకృష్ణ, సంతోష్, ఉపేందర్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజు శ్రీనివాస్, కెరటం మీడియా ప్రతినిధులు వనం నాగయ్య, జెల్లి శ్యామ్, మెట్టి వీరబాబు, ఎం.సతీష్, తుపాకుల వెంకన్న, వినోద్, రాజేష్, బాలయోగి




# టీయూడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా

# నూతన కార్యవర్గం ఎంపిక


- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి
- ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా వి.రామకృష్ణ,
- భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కల్లోజి శ్రీనివాస్, షఫి
- ఎలక్ట్రానిక్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా వట్టికొండ రవి





ఖమ్మం, డిసెంబర్ 18(కెరటం ప్రతినిధి)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 3వ మహాసభ ఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగాయి. వేలాదిగా తరలివచ్చిన జర్నలిస్టుల సమక్షంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఆకుతోట ఆదినా రాయణ తిరిగి మరో మారు ఎన్నికయ్యారు. జిలా ప్రదాన కార్య దరిగా చిరా రవిలను ఏకగ్రీవంగా




వెన్నెబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డిలను ఈ కమిటీల్లో ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా వి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శెట్టి రజినీకాంత్, కోశాధికారిగా సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీలను ప్రకటించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కల్లోజి శ్రీనివాస్ తిరిగి మరో మారు ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా షఫీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చంద్ర నరసింహారావును ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా వట్టికొండ







ప్రకటించనున్నారు. కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎంపీ నామా నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల కళ్యాణ్ చక్రవర్తి, రమణ కుమార్, కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, న్యూ డెమోక్రసీ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, యూనియన్ జిల్లా నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, ప్రశాంత్ రెడ్డి, వి. రామకృష్ణ, సంతోష్, ఉపేందర్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజు శ్రీనివాస్, బాలబత్తుల రాఘవ, గుద్దేటి రమేష్ బాబు, యలమందల జగదీష్, తోట కిరణ్, దానకర్ణ, ప్రేమ్ చంద్, వినోద్, రాజేష్, బాలయోగి, విజేత, టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, కొరకొప్పుల రాంబాబు, కెరటం మీడియా ప్రతినిధులు వనం నాగయ్య, జెల్లి శ్యామ్, మెట్టి వీరబాబు, ఎం.సతీష్, తుపాకుల వెంకన్న, అశోక్ , హరీష్, కాపర్తి నరేంద్ర, సంతోష్, ఉత్కంఠ శ్రీనివాస్, ముత్యాల కోటేశ్వరరావు, జక్కుల వెంకటరమణ, దితరులు పాల్గొన్నారు.











## ఘనంగా పల్లా జాన్‌రాములు మెమోరియల్ నేషనల్ కరాటే

# ఛాంపియన్ షిప్

### నేషనల్ కరాటే పోటీలను ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది పల్లా రాజశేఖర్

- ◆పేదల పక్షపాతి, కమ్యూనిస్టు పార్టీ నేత పల్లా జాన్‌రాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో  కరాటే పోటీలు
- ◆పల్లా జాన్‌రాములు చిత్ర పటానికి నివాళులు అర్పించిన ప్రముఖులు
- ◆పాతికేళ్లకు పైగా కొనసాగుతున్న కరాటే పోటీల ప్రస్థానం
- ◆నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్-2022 ను ప్రారంభించిన పల్లా జాన్‌రాములు తనయుడు పల్లా రాజశేఖర్
- ◆వివిధ రాష్ట్రాలనుండి తరలివచ్చిన కరాటే మాస్టర్లు, కరాటే ప్లేయర్లు
- ◆ఆకట్టుకున్న కరాటే వీరుల విన్యాసాలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగరంలో పాత మున్సిపాలిటీ షాది ఖానా ఫంక్షన్ హాల్ నందు పల్లా జాన్ రాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన స్ఫూర్తితో ప్రతీ ఏటాలాగా ఈ ఏటా కూడా నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ - 2022 ను ఘనంగా నిర్వహించారు. స్టార్ డ్రాగన్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు మరియు కరాటే అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ గఫూర్ నేతృత్వంలో జరిగే ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది, పల్లా జాన్ రాములు కుమారుడు పల్లా రాజశేఖర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎండి ఖమర్, మాజీ కార్పొరేటర్ షౌకత్ ఆలీ, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నల్లమోతు తిరుమల రావు, పి.అనంతలక్ష్మీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పల్లా జాన్ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శరీరక దారుఢ్యాన్ని పెంచే మంచి క్రీడ అని, విద్యార్థులలో మానశిక, భౌతిక బలాన్ని అందివ్వడంతో పాటు ఆత్మస్థైర్యం, పోరాట పటిమను పెంచుతుందనీ అన్నారు. ఈకాలం బాల, బాలికలకు తప్పనిసరిగా కరాటే నేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. వివిధ జిల్లాలో నుండి వచ్చిన పాఠశాల బాల, బాలికలు తమ కరాటే విన్యాసాలు వేదిక పై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల పలు కరాటే మాస్టర్ పాల్గొన్నారు.













# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో
# పొంగులేటి పర్యటన

**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా సత్తుపల్లి, మధిర, ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాలను సందర్శించారు. కల్లూరు మండలంలో కల్లూరు పట్టణం, తాళ్ళూరు వెంకటాపురం, మధిర పట్టణంలో, ఖమ్మం నగరంలోని ధంసలాపురం, కొత్తూరు, మమత రోడ్, ఖానాపురం, బల్లేపల్లి, ఇందిరానగర్, బ్యాంక్ కాలనీ, మామిళ్లగూడెం, ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి, పోలేపల్లి, కామంచికల్, పెద్దతండ గ్రామాల్లో, తల్లాడ పట్టణంలో, కొత్తగూడెం పట్టణ కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేసి నూతన వధూవరులను నిండునూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లో జరిగిన ఓణీల అలంకరణ వేడుక, పంచెకట్టు వేడుక, బారసాల వేడుక, నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ కోటా రాంబాబు తదితరులు ఉన్నారు.




**టీయూడబ్ల్యూజే సేవలు ప్రశంసనీయం..**

**- మాజీ ఎంపీ పొంగులేటి**

**ఖమ్మం:** ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న 'తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే) సేవలు ప్రశంసనీయమని బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్లో ఆదివారం జరిగిన టీయూడబ్ల్యూజే ఉమ్మడి ఖమ్మం జిల్లా మూడవ మహాసభలకు పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అహర్నిశలు సమాజ శ్రేయస్సుకు పాటుపడే విలేకరుల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలిచి టీయూడబ్ల్యూజే అందరి మన్ననలను పొందిందన్నారు. అనంతరం నిర్వాహకులు పొంగులేటికి జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

**జాతీయస్థాయి కరాటే పోటీలను ప్రారంభించిన పొంగులేటి**

**ఖమ్మం :** ఖమ్మం నగరంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. బాలబాలికలకు కరాటేలో శిక్షణ ఇచ్చి వారిని నిష్ణాతులుగా తీర్చి దిద్దుతున్న కరాటే శిక్షకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎం.ఏ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో
## జర్నలిస్టుల పాత్ర అమోఘం

**టీయూడబ్ల్యూజే 3వ మహాసభలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రశంస, ప్రెస్‌క్లబ్‌కు రూ.10లక్షల ప్రకటన**

**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగిన మహోజ్వలఘట్టంలో జర్నలిస్టులుగా, తెలంగాణ బిడ్డలుగా మీరు సాగించిన పోరాటం అమోఘమనీ, మీకు అన్ని విధాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే ఉమ్మడి ఖమ్మం జిల్లా 3వ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధు ఈ సందర్భంగా జర్నలిస్టులనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు ఎనలేని గౌరవ ప్రదమైన స్థానాన్ని అందిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ మాట ప్రకారం రానున్న రోజుల్లో ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల పట్టాలు అందించే కార్యక్రమం కచ్చితంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తి చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కృషి చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమం నాటి నుండి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి అనునిత్యం మద్దతు తెలిపిన జర్నలిస్టులంతా భవిష్యత్తులో సైతం కేసీఆర్‌కి అండగా నిలవాలని కోరారు. జర్నలిస్టులు కట్టబోయే ప్రెస్ క్లబ్ నిర్మాణానికి పది లక్షల రూపాయల నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్సీ తాతా మధు జర్నలిస్టుల హర్షధ్వానాల మధ్య హామీ ఇచ్చారు.

## కార్యకర్తలే పార్టీకి బలం



**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**

కార్యకర్తలే పార్టీకి తరగని ఆస్తి అని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయి గ్రామస్థాయి కార్యకర్తలకు పాలేరు నియోజకవర్గ పార్టీ బలోపేతానికి సంబంధించిన వివిధ విషయాలను దిశా నిర్దేశం చేశారు. భారతదేశంలో ఏ పార్టీకి లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథంలోని బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని ఆదరాభిమానాలు ఉన్నాయని తెలిపారు.

## జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడాలి..ఎంపీ నామ

# ప్రెస్ క్లబ్ కు ఎంపీ ల్యాడ్స్ నుండి రూ.10లక్షలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జర్నలిస్టులు నీతి, నిజాయితీ తో ప్రజల పక్షాన నిలబడి వృత్తిలో రాణించాలని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణా యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా తృతీయ మహా సభలు ఆదివారం ఖమ్మంలో జరిగాయి. ఎంపీ నామ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.మారుతున్న కాలంతో పాటు జర్నలిజంలో కూడా సమూల మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా మారాలన్నారు. ఆధునికతను సంతరించుకుని , వృత్తిని మెరుగు పర్చుకోవాలన్నారు. ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజల పక్షానే ఉండి, ముందుకు సాగాలని అన్నారు.సభలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తెలంగాణా ప్రభుత్వం అగ్ర భాగాన ఉందన్నారు.జర్నలిస్టుల రైల్వే పాసులు, ఇతర సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం ఎంపీ గా 60 వేలకు పైగా ఇప్పించానని తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని అన్నారు.కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు, ఉమ్మడి జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ నామను జర్నలిస్టులు శాలువతో సన్మానించారు.

# కొత్త జంటకు నామ ఆశీర్వాదం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నియోజకవర్గం, ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి, పలు నూతన జంటలను ఆశీర్వదించారు. ఖమ్మం ఎఫ్ సిఐ గోదాం వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ఇస్లావత్ – అచ్చమ్మ కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బ్యాంక్ కాలనీలో నల్లమల వెంకటేశ్వర్లు కుమారుడిని అక్షింతలు వేసి ,దీవించారు. అంతకముందు ఖమ్మం రూరల్ మండలం గుదూరుపాడులో మంకెన నరేష్ కుమార్తె వివాహం సందర్భంగా నూతన జంటను ఆశీర్వదించారు. ఖమ్మం కార్పోరేషన్ 8 వ డివిజన్ పరిధిలోని బాలపేట గ్రామంలో ముల్లంగి శ్రీనివాసరావు – హేమలత దంపతులు దేవునికి పెట్టుకున్న సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని గోపాలపురం లో మందనపు రవి వదిన కుమార్తె దివ్య వివాహం సందర్భంగా దివ్యను ఎంపీ నామ కుటుంబ సభ్యులు, స్థానికులతో కలసి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమాల్లో వారి కుటుంబ సభ్యులతో పాటు రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు గొడ్డేటి మాధవరావు, చిత్తారు సింహాద్రి యాదవ్,మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రక్ష ఆస్పత్రి నూతన కాలెండర్ ఆవిష్కరించిన నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

డాక్టర్ ను భాగవంతుడితో పోలుస్తారు.. వారి సేవలు ఎంతో ఉన్నతమైనవని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం నెహ్రూ నగర్ లో శ్రీ రక్ష హాస్పిటల్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నామ కేలండర్ ను ఆవిష్కరించి, మాట్లాడుతూ మనిషికీ నిజ జీవితంలో విద్య, వైద్యం ఎంతో అవసరం, కీలకమని అన్నారు. ఎన్టీఆర్ ఎంతో ఉన్నత ఆశయంతో స్థాపించిన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టీ మెంబర్ గా తాను ఉన్నానని,ఇక్కడ కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని చెప్పారు. తనకు పేద ప్రజలకు చేస్తున్న సేవలలోనే ఎంతో ఆత్మ సంతృప్తి ఉందన్నారు.శ్రీరక్ష ఆస్పత్రి పేరులోనే సేవా భావం ఉందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కరోన సమయంలో డాక్టర్లు చేసిన సేవ మామూలు విషయం కాదన్నారు. కుటుంబ సభ్యులు కూడా ఆ సమయంలో దగ్గరకు వచ్చేవాళ్ళు కాదని, డాక్టర్లు ఉన్నతమైన రీతిలో సేవలు అందించారని కొనియాడారు.కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, బి. వెంకటేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, ఎం. నారాయణరావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరు నరసింహారావు
# పార్థీవ దేహానికి నివాళర్పించిన ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, కెరటం న్యూస్

సత్తుపల్లి పట్టణానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు సోదరుడు కొత్తూరు నరసింహారావు ఆకస్మిక మరణం చెందగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కొత్తూరు నరసింహారావు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వివాహ నిశ్చితార్థ వేడుకలలో సండ్ర

భద్రాచలం కెరటం న్యూస్

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో జరిగిన లింగపాలెం గ్రామ మాజీ సర్పంచ్ రాయల చెన్నారావు కృష్ణ కుమారి దంపతుల కుమారుడు రాఘవేంద్ర – త్రివేణిల వివాహ నిశ్చితార్థ వేడుకలలో పాల్గొని ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వీటితోపాటు గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాయల రాములు, గాన్నేని సురేష్ తదితరులున్నారు.



# బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం



వైరా, కెరటం న్యూస్

వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని 90వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. బొడెపుడి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. సుమారు 800 మంది రోగులు బోడేపుడి వైద్య శిబిరం ద్వారా ప్రతి నేలా వైద్య సేవలను పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. శీతాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, బొంతు సమత, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, అనుమోలు రామారావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి, శీలం నారాయణరెడ్డి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎర్ర జెండా ఎగరవేస్తాం - తమ్మినేని

ఖమ్మం, కెరటం న్యూస్



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో సాధ్యమైన ఎక్కువ స్థానాల్లో సీపీఎం పార్టీ ఎర్ర జెండా ఎగరవేస్తాం అని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. సీపీఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో చెరుకూరి తోటలో జన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరుపై ఆర్థిక భారాలు వేస్తుందని, దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. లాభాల్లో వుండే ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లకు తాకట్టు పెడుతున్నారు అని ఆరోపించారు. న్యాయవ్యవస్థను కుడా రాజకీయాల్లోకి లాగుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ లో బీజేపీ పార్టీ గెలవడానికి ఎక్కడా అవకాశం ఇవ్వమని తెలిపారు . ఖమ్మం జిల్లాలో ఎర్ర జెండా ఎగురవేయడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు ఎంఏ జబ్బార్, యర్రా శ్రీనివాస్ రావు,డి తిరుపతిరావు, బషీర్ కుమార్, సుధాకర్, జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

## పాత బస్టాండ్ నుండి సిటీ బస్సులు
# స్వాగతించిన సీపీఎం...నున్నా

ఖమ్మం, కెరటం న్యూస్



ఖమ్మం పాత బస్టాండ్ నుండి సిటీ బస్సులు నడపాలని అధికారులు నిర్ణయించటాన్ని సి.పి.ఎం. పార్టీ స్వాగతిస్తుందని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సామన్య ప్రజల కష్టాలు తీరటం, చిన్న వ్యాపారులకు మేలు జరగటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పాత బస్టాండ్‌ను లోకల్, జిల్లా బస్సుల కోసం కేటాయించి బస్సులు కొనసాగించాలని సి.పి.ఎం. పార్టీ అనేక ఆందోళనలు నిర్వహించిందని గుర్తు చేశారు. అధికారులు న్యాయమైన ప్రజల డిమాండ్‌ను పరిష్కరించకపోగా కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేశారని అయినా చాలా కాలం ఆందోళన పోరాటాలు చేశామన్నారు. ఆచరణలో సి.పి.ఎం. చేసిన డిమాండ్ సరైందని గుర్తించినందుకు సంతోషంగా ఉందన్నారు. దీనిని సిటీ బస్సులకు మాత్రమే పరిమితం చేయకుండా పల్లె వెలుగు, జిల్లా సర్వీసులను నడిపితే ప్రజలకు, వ్యాపారులకు ఉపయోగం ఉంటుందని ఆయన అధికారులను కోరారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర పట్టణంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న బెజవాడ రవి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం సాయంత్రం జరుగుతున్న పవన్ వాల్మీకి వివాహ వేడుకకు హాజరై వరుడుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యన్నం కోటేశ్వరరావు, దేవిశెట్టి రంగారావు, డీసీసీబీ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, చావలి రామరాజు, మాజీ ఎంపీపీ యర్రగుంట రమేష్, కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్, అబ్బూరి రామన్, గుండ్ల రత్నబాబు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

## పాత బస్టాండ్ అందుబాటులోకి తెచ్చినందుకు
# మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు తెలిపిన వ్యాపారులు..



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు నగర ప్రజల సౌకర్యార్థం పూర్తి సిటీ సర్వీసులు మరియు పల్లెవెలుగు సర్వీసులు పునరుద్ధరీకరించిన మేరకు స్థానిక వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా వ్యాపారులు చైన్ సింగ్ అధ్వర్యంలో ఆదివారం %ఎణూ%'%ం% కాలని లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి అధ్వర్యంలో ర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికే వ్యాపారాలు తగ్గి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారులకు పాత బస్ స్టాండ్ నుండి సిటీ సర్వీసులు ప్రారంభించడం శుభపరిణామం అని వారు అన్నారు.ఈ నిర్ణయంతో తమ వ్యాపారాలు మెరుగు పడతాయని, స్థానిక వ్యాపారులు మంత్రి పువ్వాడకు రుణ పడి ఉంటామని పేర్కొన్నారు. పారాలలో పాటు ముఖ్యంగా చుట్టు పక్కల గ్రామాల, జిల్లా వ్యాప్తంగా ఖమ్మం జిల్లా కేంద్రంకు వచ్చే రోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు, నగర ప్రజల సౌకర్యార్థం పాత బస్ స్టాండ్ ను అందుబాటులోకి తెచ్చామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు.